రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**బషీరాబాద్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్దిదారుల నుండి కొని కొందరు వ్యక్తులు అక్రమంగా పక్క రాష్ట్రాలలో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.మన రాష్ట్రం నుండి అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై నిఘా పెట్టిన బషీరాబాద్ పోలీసులు గురువారం సాయంత్రం ఒక వ్యక్తిని పట్టుకున్నారు.బషీరాబాద్ ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ అదే గ్రామంలో 30 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని సేకరించి పక్క రాష్ట్రానికి తరలించేందుకు ఓ వాహనంలో లోడ్ చేసి వాహనన్ని రోడ్డు పక్కన నిలిపి ఉంచటంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్ఐ సిబ్బందితో కలిసి రేషన్ బియ్యాం తరలించేందుకు సిద్దంగా ఉన్న వాహనంతో పాటు గౌస్ ను పటుకోని కేసు నమోదు చేశామన్నారు.

## కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరం

### - షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :**
పేదింటి తల్లిదండ్రులు తమ బిడ్డకు వివాహనం చేసేందుకు అవసరమయ్యే డబ్బులను అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ పథకం వారికి ఒక వరంలాంటి పథకమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం నాడు కొందుర్గులోని రైతు వేదికలో ఎంపీపీ పోతురాజు జంగయ్య అద్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదింటి ఆడ పిల్లల వివాహంలో ప్రభుత్వం ద్వారా ఎంతో కొంత ఆర్తిక సహాయం చేయాలనే తపనతోనే ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టి చేయూతనందిస్తున్నారని కొనియాడారు. ఇంకా రైతు బంధు, రైతు భీమా, మిషనర్ భగీరథ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆ తర్వాతా ఆయన నేరుగా మహిళలతో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు గూర్చి తెలుసుకున్నారు. కళ్యాణ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, డీప్యూటీ తహసీల్దార్ నాన్యనాయక్, ఆర్ఐ మహేందర్‌గౌడ్, శివకుమార్, సర్పంచులు ఆదిలక్ష్మీ, ఆంజనేయులు, లింగంగౌడ్, నర్సింహ్మారెడ్డి, విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, కావలి యాదయ్య, రెడ్డి నర్సింలు, శంకర్‌గౌడ్, రఘుయాదవ్, జహంగీర్, విజయ్, ఎ.మాణయ్య, బి.మానయ్య, రత్నయ్య, పెంటయ్య, రవిగౌడ్, శేఖర్, రవియాదవ్, మారపురం వెంకటయ్య, బాల్‌రాజ్, శేఖర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

-వికారాబాద్ జిల్లాలో 4857 పరీక్షా కేంద్రాలు
-మేడ్చల్ జిల్లాలో 115పరీక్షా కేంద్రాలు
-పరీక్షా కేంద్రాలకు రెండుగంటల ముందుగానే అభ్యర్థులు చేరుకోవాలి
-వికారాబాద్ కలెక్టర్ నిఖిల
మేడ్చల్ కలెక్టర్ హరీశ్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
అక్టోబర్ 16న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో సజావుగా నిర వ్యహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ నిఖిల అధ్యక్షతన గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహణ పాటించవలసిన నియమ,నిబంధనలు విషయమై చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాల్లో 4857 మంది పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.పరీక్షలు బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 8: 30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని,10-15ల తర్వాత పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని తెలిపారు.హాల్ టికెట్‌తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్,ప్రభుత్వ గుర్తింపు కార్డులలో ( పాన్ కార్డు,ఓటర్ కార్డు,ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ పాస్ పోర్ట్ ) ఏదైనా ఒకటి తీసుకొని రావాలని సూచించారు.హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా ప్రింట్ కాని అభ్యర్థులు గెజిటెడ్ అధికారితో సంతకం చేసిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలో రైటింగ్ ప్యాడ్‌లు,మొబైల్ ఫోన్,క్యాలుకులేటర్,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని,తీసుకోవచ్చినట్లయితే ఇట్టి వస్తువులను భద్రపర్చుటకు ఒక ప్రత్యేక గదిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలి,షూ ధరించి రావద్దని సూచించారు.ఓఎంఆర్ జవాబు పత్రంపై వైటనర్ చాక్ పవర్,బ్లేడ్ ఎరేజర్ ఉపయోగించడం నిషేదమని పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులెవరు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడదని సూచించారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు బెంచీలు,టేబుల్స్,ఫ్యాన్లు ,నిరంతర విద్యుత్,తాగు నీటి సదుపాయం,స్త్రీ పురుషులకు విడివిడిగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఛీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు.బయోమెట్రిక్ తరువాతనే అభ్యర్థులకు లోపలికి వదులాలని సూచించారు.ఛీఫ్ సూపరింటెండెంట్ రూంలో ప్రవేశ ద్వారం వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని,దానితో పాటు విడియో కెమెరాలు ఏర్పాటు చేసి పరీక్ష మొదలు నుండి పూర్తి అయ్యే వరకు రికార్డు చేయాలన్నారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షలను



సమావేశంలో మాట్లాడుతున్న నిఖిల

ఎలాంటి తప్పులు దొర్లకుండా విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్,ఆర్‌డిఓ విజయకుమారి,పరిక్షా నిర్వహణ పర్యవేక్షకుడు రవీందర్ దత్తు,పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, టిఎస్‌పిఎస్‌సి ప్రతినిధులు సుష్మ,జయభారతీ పాల్గొన్నారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగ జరగటానికి పకడ్బంధీగ అన్ని ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) ఈ నెల 16వ తేదీన (ఆదివారం) గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్నందున దీనికి సంబంధించి జిల్లాలో తగు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వాహణకు సంబంధించి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశంను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు,నిబంధనలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలోని లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, పరీక్షల ఛీఫ్ సూపరిండెంట్లు, సంబంధిత అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగ 115పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో 51,931మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ వివరించారు. దీనికి సంబంధించి జిల్లాలో 28రూట్లను రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులకు అనుగుణంగ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. లైజనింగ్,అసిస్టెంట్ లైజనింగ్, ఛీఫ్ సూపరిండెంట్ అధికారులను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ తగు ఏర్పాట్లు చేశామన్నారు. గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలు రాసే అభ్యర్థులు టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు ఈ పరీక్షలను ప్రతిష్టాత్మకంగ తీసుకోవాలని బాధ్యతాయుతంగ, అప్రమత్తంగ ఉంటూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగ అమలు చేసేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. కనీస సౌకర్యాలు,వసతులు కల్పించటం జరిగిందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల



మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీశ్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,డిఆర్ఓ లింగ్యానాయక్, తదితరులు



పరీక్షల నిర్వాహణ సమీక్షా సమావేశంలో పాల్గొన్న పరీక్షల లైజనింగ్,అసిస్టెంట్ లైజనింగ్, ఛీఫ్‌సూపరిండెంట్లు,సంబంధిత అధికారులు

వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు ఇబ్బందులు పడకుండ ముందుగానే అన్ని రకాల సదుపాయాలను, వసతులను సరి చూసుకోవాలని అన్నారు. పరీక్షల నిర్వాహణపై స్పష్టమైన అవగాహన ఉండాలని, ప్రభుత్వ నిబంధనలు,సూచనలు,ఆదేశాలు అతిక్రమించకుండ పరీక్షలను ప్రశాంతంగ నిర్వహించాలన్నారు. గ్రూపు-1పరీక్షలకు వచ్చె అభ్యర్థులు ఆయా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎలాంటి పరిస్థితిలోనూ అనుమతించకూడదని కలెక్టర్ హరీశ్ స్పష్టం చేశారు. ఎలాంటివి తెచ్చిన పరీక్షా కేంద్రం బయటనే వాటిని స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఓఎంఆర్‌పత్రంపై అభ్యర్థితో పాటు ఇన్విజిలేటర్ సంతకాలు ఉండాలని, అభ్యర్థులు ఒకటి రెండు సార్లు పరిశీలించుకోవాలన్నారు. ఒక వేళ ఫోటో,సంతకం హాల్‌టికెట్స్‌పై ప్రింట్ కాకపోతే గెజిటెడ్ అధికారిచే దృవీకరణ పత్రం తీసుకుని రావాలన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి రెండు గంటల ముందుగానే చేరుకోవాలని, ఉదయం 10.15గంటలకు కేంద్రాలను మూసివేయటం జరుగుతుందని, ఆ తరువాత అనుమతించటం జరగదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, పరీక్షల లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్,ఛీఫ్ సూపరిండెంట్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

### -వరదనీటిలో చిక్కుకున్న లారీ

### -వాహనాల రాకపోకలకు తప్పని తిప్పలు

**నందిగామ అక్టోబర్14,ప్రభాతవార్త :**
ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు నిండి అలుగులు పారాయి.వాగులు,వంకలు ,చిన్న చిన్న కుంటలు నిండి పొంగిపొర్లాయి.మండల కేంద్రమైన నందిగామ నుండి వీర్లపల్లికి వెళ్లే మార్గంలో లింగమూర్తుల వాగు ప్రమాదకరంగా ప్రవహించింది.భారీ వర్షం కారణంగా నీటి ఉధృతి పెరిగి శుక్రవారం వాగు దాటేందుకు వెళ్లిన శిఖ్లం లోడుతో ఉన్న లారీ వరద నీటిలో చిక్కుకుంది. ప్రమాదంలో చిక్కుకుపోయిన లారీలను జెసిబి సహాయంతో లాగేశారు.భారీ వరదల కారణంగా వీర్లపల్లి-నందిగామ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.వర్షపునీరు పారడంతో ప్రజలకు, రైతులను గీత కార్మికులను వరదనీటిలో చిక్కుకోకుండా ప్రమాద హెచ్చరికలు చేస్తూ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు.రెండు గ్రామాల మధ్య ఉన్న లింగమూర్తుల వాగుపై వంతెన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.వర్షాల కారణంగా పత్తి,వరి,మొక్కజొన్న,కాయకూర పంటలు దెబ్బతున్నాయి.వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.





నందిగామ శివారులో లింగమూర్తుల వాగులో చిక్కుకున్న లారీల దృశ్యాలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగిరథ పథకం అమలులో ఉత్తమ సేవలు అందించిన చేవెళ్ళ గ్రామానికి చేందిన రెడ్డిశెట్టి శ్రీనివాస్‌కు ఉత్తమ అధికారిగా అవార్డును శుక్రవారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అందజేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ ప్రత్యేక అధికారి స్మీత సబార్వాల్ (చేవెళ్ల - ప్రభాతవార్త)

## మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ తీరు నచ్చకనే సమావేశానికి డుమ్మా...

### -ఎనిమిది మంది డైరెక్టర్ల ఆరోపణ

**మేడ్చల్, అక్టోబర్ 14. ప్రభాతవార్త ః**
మేడ్చల్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంచైర్మన్ రణదీప్‌రెడ్డి తీరు నచ్చకనే సమావేశానికి గైర్హాజరయ్యామని ఆ సంఘ డైరెక్టర్లు శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. మేడ్చల్‌లోని సంఘం కార్యాలయంలో ఈ నెల 13న జరిగినసమావేశం నిర్వయించగా 13 మంది డైరెక్టర్లకు గాను తాము 8 మంది డైరెక్టర్లము చైర్మన్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ హాజరు కాలేదని గోమారం శ్రీనివాస్‌రెడ్డి, అప్పల కృష్ణ యాదవ్, జంగ సత్యనారాయణ యాదవ్,బి నవీన్ యాదవ్, ఎం యాదగిరి, బి రాంరెడ్డి, ఎం వెంకట్రాంరెడ్డి, ఎం భార్గవి సురేందర్‌రెడ్డిలు తెలిపారు. ప్రతి సమావేశాన్ని తమను సంప్రదించకుండానె చైర్మన్‌కు నచ్చిన విదంగా అజెండాలో అంశాలను జత చేస్తూ రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. గత నాలుగు నెలల క్రితం సంఘం పరిధి గౌడవెల్లి గ్రామంలోని రైతు గోపాల్‌రెడ్డికి చెందిన పాడి గేదే మృతి చెందిందిజ ఆ విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి న్యాయం చేయలేని ఆయన సంఘం అధికారుల పేరు చెబుతూ దాటవేస్తున్నారని అన్నారు. ప్రస్తుతంనిర్మిస్తున్న సంఘం భవణ నిర్మాణ పనులను పాలకవర్గ సభ్యులకు తెలియకుండా తనకునచ్చిన వ్యక్తికి కాంట్రాక్ట్‌ను చైర్మన్ ఇచ్చారని ఆరోపించారు. ఇవన్ని నచ్చన తాము సమావేశానికిహాజరుకాకపోతే తమపై లేనిపోని ఆరోపనలు చేస్తు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనాతన తీరును మార్చుకుని అందరి డైరెక్టర్లతో కలిసిమెలిసి ఉండాలని, లేని ఎడల సహించేది లేదని వారు హెచ్చరించారు.

## నేడు నల్సార్‌కు గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ రాక

**శామీర్‌పేట, అక్టోబరు 14, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీకి శనివారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ విచ్చేస్తున్నట్లు నల్సార్ రిజిస్ట్రార్,ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ ప్రొ.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో అవార్డు, జాయింట్ సర్టిఫికెట్ టైటిల్డ్ కార్యక్రమం జరుగుతున్నందున గవర్నర్ తమిళిసై ముఖ్య అతితిగా విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం 4గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. లీగల్ అకుమెన్ ఫర్ హెచ్ఆర్ లీడర్స్‌ను డిఎంఎస్,నల్సార్ లా అండ్ సొసైటీ ఫర్ హుమెన్ రిసోర్సు డవలప్‌మెంట్ (ఎస్‌హెచ్ఆర్‌డి) నిర్వహించటం జరుగుతుందన్నారు.నల్సార్‌లో ముందుగా వర్క్‌షాపు హెచ్ఆర్ లీడర్స్ నిర్వహించటం జరుగుతుంది. సుమారు 100వరకు వివిధ సంస్థల వారు, సుమారు 200మంది వరకు ప్రతినిధులు ఈ వర్క్‌షాపులో పాల్గొనటం జరుగుతుంది. ఆ తరువాత సాయంత్రం అవార్డు,జాయింట్ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. దీనికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ శామీర్‌పేటలోని నల్సార్‌కు విచ్చేస్తున్నందున నల్సార్ అధికార వర్గాలు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మంత్రి ప్రారంభించిన మూడు రోజులకే వెలగని లైట్లు

### -గుండ్లపోచంపల్లి వాసుల ఆవేదన

**మేడ్చల్, అక్టోబర్ 14. ప్రభాతవార్త ః**
ప్రారంభించిన మూడు రోజులకే లైట్లు సక్రమంగా రాకపోవడంతో గుండ్లపోచంపల్లి మున్సిపల్ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో సుమారు రూ 40 లక్షలకు పైగా నిధులు వెచ్చించి 84 వీది లైట్లను గుండ్లపోచంపల్లి గ్రామ పరిధిలోని బీసీ వైకుంఠదామం నుండి అయోధ్యచౌరస్తా వరకు ఏర్పాటు చేశారు. ఈ లైట్ల ప్రారంభోత్సవాన్ని మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఈ నెల 12నలాంచనంగా నిర్వహించారు. కాగా ప్రారంభించిన రెండవ రోజు నుండే అందులో 10 లైట్లుపూర్తిగా వెలుగకపోగా మరో ఎనిమిది లైట్లు మినుకు మినుకు మంటు వెలుగుతుండటంతో పట్ల ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ప్రభుత్వ నిధులను వెచ్చించి ప్రజలకు రాత్రిల్లో చీకటి తొలగిపోయి వెలుగును నింపాలనె ఉద్దేశ్యంతో లైట్లు ఏర్పాటుచేస్తేఅవి రెండవ రోజే రాకపోతే, ఇక కొన్ని రోజులు గడిస్తే మిగతా లైట్లు కూడ వెలుగుతాయా,,,వెలుగవా అనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. వీది దీపాల ఏర్పాటు ఉద్దేశ్యం మంచిదైనప్పటికినినాసి రకం లైట్లు వేసి ఇబ్బందులకు పాలు చేయడం. ప్రభుత్వ ఖజానాను గండికొట్టడంఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్‌తో అధికారులు కక్కుర్తిపడటంతోనే ఇలాంటి సమస్య నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి ఇలాఖాలో ఆయన చేతులమీదుగానె ప్రారంభించిన లైట్ల పరిస్థితి ఇలా ఉంటే ఇక మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన వీది లైట్ల శిలాపలకం



గండ్లపోచంపల్లిలో వెలుగని వీది లైట్లు

## అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

### -జిల్లా కలెక్టర్ నిఖిల



ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**
ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాలల్లో పిల్లలు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆహార కొరత లేకుండా ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క పౌరుడు ఆకలితో ఉండవద్దనే ఉద్యేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డులు అందించి ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహారం దుర్వినియోగం కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, దాని విలువను గుర్తించలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు భవిష్యత్‌లో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆహార భద్రత చట్టంపై రేషన్ డీలర్లకు, రేషన్ కార్డు లబ్ధిదారులకు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రపంచ ఆహార దినోత్సవంపై పాఠశాల విద్యార్థులు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్, డీఆర్‌డీఓ కృష్ణన్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితా కుమారి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, డీఈఓ రేణుక దేవి, ఆర్డీఓ విజయకుమారి పాల్గొన్నారు.



హాజరైన అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు

## మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**
పట్టణాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం నూతన కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.వేమనరెడ్డికి శుక్రవారం కౌన్సిల్ పాలకవర్గం సన్మానం చేసింది. చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు కమీషనర్‌ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ప్రజా సమస్యలపై అధికారులు, సిబ్బంది స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ పరిధిలో సామాజిక, పార్కు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలను ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు బొక్క సంగీత, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డిని సన్మానిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

## రేపు ఈద్గగ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్

ఖైరతాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: భారత్ జోడో యాత్రలో భాగంగా ఈ నెల 16న ఆదివారం ఉదయం 10 గంటలకు మక్తలోని ఈద్గగ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడ నుంది. యువత ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమాలకు స్థానికంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నారని తెలిసింది. టోర్నమెంట్ చివరి రోజున విజేతలైన వారికి పలు బహుమతులు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల వారు సూచిస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా స్థానికంగా ఉన్నటువంటి పోలీసులు అన్ని విధాలుగా గట్టి భద్రతా చర్యలను తీసుకోనున్నారు.

## సమైఖ్య భారతి సేవా సంస్థలకు చేయూత

ఖైరతాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో గల తుమ్మలబస్తీలోని సమైఖ్య భారతీ సేవా సంస్థ కమ్యూనిటీ హాల్‌కు దాదాపు 20 లక్షలు శ్లాబ్ తదితర వంటి అభివృద్ధి పనులకై ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు ప్రనత్యేక చొరవ తీసుకుని కమ్యూనిటీ హాల్‌కు చేయూత నందించారు. దశాబ్దాల క్రితం తమ్మలబస్తీలో అన్ని వర్గాల వారికి కమిటీలో స్థానం కల్పించిన సమైఖ్య భారతి గతంలో అవార్డును కూడా పొందిందని స్థానికంగా కొందరు చెబుతున్నారు. స్థానికంగా ఎలాంటి అభివృద్ధికైనా ఇక్కడి సేవాసంస్థ నుంచి శ్రీకారం చుడతామని సేవాసంస్థ ప్రతినిధుల బృందం పేర్కొంటోంది.

## పరిశుభ్రత అందరి బాధ్యత: లావణ్య



సిబ్బందితో పరిశుభ్రత పనులు చేయిస్తున్న లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 14 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లో ఎప్పటికప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు పరిశుభ్రతను అందించాలని డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ జిహెచ్‌ఎంసి, ఎస్‌ఎఫ్‌ఎ, పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. శుక్రవారం డివిజన్‌లోని శంకర్‌నగర్ బాటాలైన్‌లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వర్షాల కారణంగా పెరిగిన గడ్డిని ఆమె తొలగించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన ప్రాంతం, వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులపైన ఉందని, ఇందుకు అందరం కలిసి కృషి చేస్తే సాధ్యం కానిదంటూ అనేది ఏమిలేదన్నారు.

## ఆడపిల్లల వివాహానికి షాదీముబారక్ పథకం ఎంతో మేలు: ఎమ్మెల్యే సాయన్న




కల్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న, తహాశీల్ధార్ హాసీనా తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఆడపిల్లల వివాహానికి తల్లిదండ్రులకు భారం పడకుండా ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళా ్యణ లక్ష్మీ షాదీముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. తిరుమలగిరి మండలానికి చెందిన 22 మందికి మంజూరైన షాదీ ముబారక్ చెకు ్కలను శు క్రవారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ హాసీనా బేగం, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, టిఆర్‌ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, పెద్దాల నరి ్సంహ్మా, ముప్పిడి మధుకర్, దేవులపల్లి శ్రీను, ఉమా శంకర్ తదితరులు వేణుగోపాల్ రెడ్డి, సదానంద్ గౌడ్ పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బాకీ



సర్టిఫికెట్ అందుకుంటున్న కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీ

కూకట్‌పల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీ మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. స్టేట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ బాకీ మాట్లాడుతూ ఆత్మరక్షణతో పాటు శారీర ధారుద్యానికి కరాటే తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జహంగీర్ మజర్, రామస్వామి, విజయ్‌కుమార్, కనకరాజులు పాల్గొన్నారు.

## పెండింగు పనుల పరిష్కారం

యూసుఫ్ గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ను పూర్తిస్థా యిలో పరిష్క రించేందుకు తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం పండిత్ నెహ్రూనగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పనుల కోసం రోడ్డు నిర్మాణం కోసం పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అధ్యర్థిని గెలిపించాలని చౌటుప్పల్‌లో ప్రచారం చేస్తున్న మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

## అభివృద్ధికి మోడల్‌గా సనత్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



బన్సీలాల్‌పేట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్‌పేట్‌లో దాదాపు రూ. 97 లక్షల రూపాయల విలువ చేసే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించేందుకు పాదయాత్ర చేస్తు మధ్యమధ్యలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేశారు. ముందుగా గాంధీనగర్‌లో రూ. 45లక్షల 50వేలతో కమిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం గొల్లకొమురయ్య కాలనీలో రూ. 15లక్షల రూపాయల వ్యాయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులు, గొల్లకొమురయ్య కాలనీలోనే రూ. 12లక్షల వ్యాయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులు, న్యూ బోయిగూడలోని ఏ1 మటన్‌షాప్ వద్ద రూ. 9.80లక్షల వ్యాయంతో చేపట్టనున్న వాటర్‌పైప్ లైన్ పనులు, డాన్‌బాస్కో హాస్టల్ వద్ద రూ. 6.75 లక్షల వ్యాయంతో చేపట్టనున్న వాటర్‌పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాట్లు, పార్కుల అభివృద్ధి వంటి అనేక రకాల కార్యాక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సనత్‌నగర్ నియోజకవర్గంను మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం రమణారెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ శ్రీదర్, హార్టీకల్చర్ అధికారి రాఘవేందర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, నాయకులు రాజు, ప్రేం, లక్ష్మీపతి, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి విజయం ఖాయం : సత్యంశ్రీరంగం



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సత్యంశ్రీరంగం

మూసాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి నామినేషన్ సందర్భంగా మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ దేశ ఆస్తులను అమ్ముతూ జాతిని విచ్ఛిన్నం చేస్తున్న బిజెపిని మునుగోడు గడ్డపైన అడుగుపెట్టనీవ్వకపోవడమే మంచిదన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపిన బిజెపిని ఓడిస్తేనే వాటి ధరలు తగ్గుతాయని చెప్పారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల కుప్పగా చేసి తాకట్టు పెట్టిన టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, టిఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు 5లక్షల కోట్ల అప్పు మిగిలిందన్నారు. ఎన్నికల వాగ్ధానాలు, హామీలను అమలు చేయని టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి, టిఆర్‌ఎస్‌లను దూరం పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతిని గెలిపిస్తేనే తెలంగాణలో సంక్షేమ రాజ్యం వస్తుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మునుగోడు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, తూము వేణు, మధుగౌడ్, క్రిష్ణరాజ్‌పుత్, నరసింహాయాదవ్, శ్రీనివాసులు, ప్రకాష్ ముదిరాజ్, నరసింహాచారి, పాండు శేఖర్ గజానంద్, పవన్, గ్రామపార్టీ అధ్యక్షులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ ద్వారా పరిసరాల పరిశుభ్రత



నగర కేంద్ర గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో టెలికం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ క్యాంపెయిన్-20 పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయం ఆవరణలో శుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టెలికం శాఖ తెలంగాణ జాయింట్ కంట్రోలర్ సిఎం.సంపార్, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పద్మజలతో పాటు టిలికం శాఖ ఉన్నతాధికారులు, పాఠకులు, పోటీ పరీక్షల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస, కార్యాలయాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఇదే తరహాలో మన ప్రదేశాల్లోన్ల కూడా పరిసరాలను పరిశుభ్రతను ఆలవాటు చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో టెలికం శాఖ ఎకౌంట్స్ ఆఫీసర్ ఎ.శశికాంత్, కిరణ్‌కుమార్, అధికారులు బసంత్‌కుమార్, టి.భాను, పీఆర్‌ఓ ఆనంద్‌కుమార్, గ్రంథాలయ అధికారులఉ అవినాష్, సుకేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : ప్రకాశ్‌గౌడ్

### మణికొండ అల్కాపూర్‌లో యోగా సర్కిల్ ప్రారంభం



మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్‌లో యోగా సర్కిల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజలందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్‌లో యోగా సర్కిల్‌ను, అలాగే రూ.88.లక్షలతో నిర్మించిన రోడ్లను చైర్మన్ నరేందర్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. యోగా సర్కిల్ వద్ద స్థానికులు చేసిన సూర్య నమస్కారాలు, ఆసనాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలు ఆరోగ్యం కన్నా ఆదాయం సంపాదించడంపైనే అధిక శ్రద్ధ పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. సంపాదనతో సంతోషమయమైన జీవితంను గడుపాలంటే ఆరోగ్యంగా ఉండాలన్న వాస్తవంను మరిచిపోకూడదని సూచించారు. ఆదాయం కోసం రోజులో 8.నుంచి 10.గంటల పాటు కష్టపడుతున్న ప్రజలు ఆరోగ్యం కోసం రోజులో కనీసం గంట సమయంను వెచ్చించకపోవడం విచారకరమన్నారు. ప్రతీ ఒక్కరూ సూర్యోదయానికి ముందే నిద్ర లేచి, కాలకృత్యాలు తీర్చొకొని నడక, ఆసనాలు, ప్రాణాయామం, యోగ, కసరత్తు వంటివి చేయాలని తెలిపారు. మణికొండ మున్సిపల్ ప్రజలు ఈ యోగా సెంటర్‌కు వచ్చి ఆరోగ్యంను మెరుగు పర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపుతున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, కుల మత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 19న చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవం

### తెలంగాణ ఉద్యమ తొలి తరం నాయకుడు మాజీ ఎంపి ఆర్.సురేందర్ రెడ్డికి సద్భావనా అవార్డు ప్రధానం

చార్మినార్, అక్టోబరు 14 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్వర్యంలో అక్టోబరు నెల 19వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటలకు చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యా త్ర స్మారక సమావేశం జరుగతుందని సమితి చైర్మన్ జి.నిరంజన్ తెలిపారు.మాజీ ప్రధాన మం త్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 1990 అక్టోబరు నెల 19వ తేదీన చార్మినార్ వద్ద పార్టీ పతాకాని ్న ఎగురు వేసిన అనంతరం జంట నగరాలలో సద్భావనా యాత్రను ప్రారంభించారని అప్పటి నుంచి ప్రతీ ఏడాది చార్మినార్ వద్ద సద్భావనా యాత్ర స్మారక సమావేశాన్ని నిర్వహిస్తునా ్నమని ఆయన తెలియజేశారు.టిపిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డి చార్మినార్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని,ఈ సమావేశంలో నాలుగు సార్లు ఎంపిగా,శాసన సభ్యుడిగా,ఎ.పి.స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆర్.సురేందర్ రెడ్డికి సద్భావనా అవార్డును ప్రధానం చేయనున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క, ఎంపి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాజీ సిఎల్‌పి నాయకులు కె.జానారెడ్డి,ఎ.ఐ.సి.సి. కార్యదర్శులు నదీం జావిద్, రోహిత్ చౌదరీ, మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రులు దామోదరం రాజానరసింహ, గీతారెడ్డి, మ ర్రి శశిధర్ రెడ్డి,మహ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ శాసన సభ్యులు ఎం.కోదండరెడ్డితో పాటు పలువురు పాల్గొంటున్నారని నిరంజన్ వెల్లడించారు.

## ప్రజలకోసం రాజీనామా అని చెప్పడం విడ్డూరంగా ఉంది

సికింద్రాబాద్, అక్టోబర్ 14 ప్రభాతవార్తః తన స్వలాభం కోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం రాజీనామ చేశానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో రూ. 97లక్షల వ్యాయంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలలో బీజేపీ, ఎమ్మెల్యేలు గెలుపొందిన దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ఇప్పటి వరకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో, ఎం అభివృద్ధి చేశారో తెలపాలని మంత్రి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీ నేతలకు కులాలు, మతాలు గుర్తుకు వస్తాయని ధ్వజమెత్తారు. అభివృద్ధి పనులు ఏమైన చేయాలంటే అది రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తార్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యాక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్‌ల పంపిణీ, రైతుబంధు కింద రైతులకు పంట పెట్టుబడి అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలననే ఆలోచనతో కులవృత్తులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యాక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యాక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రజలను ఆదుకుంటున్నాయని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తాను ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో, తనను గెలిపించిన ప్రజలకుక ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప, నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలకు ఏం మేలు జరుగుతుందని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామ రక్ష అన్న విశ్వాసంతో ప్రజలు ఉన్నారని, మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తప్పకుండా విజయం సాధిస్తారన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా



జాబ్ మేళా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తార్నాక, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలోని నువుణ, సేవా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ఉస్మానియా హ్యూమన్ క్యాపిటల్ దేవలప్మెంట్ సెంటర్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని నిపుణ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 250 మందికి పైగా కంపెనీల నుంచి ప్రతినిదుల బృందం పాల్గొంటారని వారు చెప్పారు. ఈ మేళా ద్వార సుమారు 20వేల ఉద్యోగాలను నిరుద్యోగులు పొందనున్నారు. ఇప్పటికే లక్షాయాభై వేలకు పైగా అభ్యర్థులు రిజిస్టేషన్ పూర్తి చేసుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొంటున్నారని చెప్పారు. ఉస్మానియా హుమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ సంస్థ, ఎబీవీ ఫౌండేషన్, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్,ఐఎఫ్ఐఎన్ గ్లోబల్, తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం, దేవికి ఫౌండేషన్, రైజ్ ఫౌండేషన్, జేడీ ఫౌండేషన్ లసౌజన్యంతో ఈ జాబ్ బేళా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా నిపుణ సంస్థ పౌండర్, సేవా ఇంటర్నేషన్ మూబర్ సుభద్రరాణి, హెచ్‌సిడిసి ఓయూ డైరెక్టర్ స్టివెన్ సన్, టీడీఎఫ్ యుఎస్‌ఏ మెంబర్ అరుణ్‌కుమార్, ఐస్టాండ్ ఫర్ వారియన్స్ ఫౌండర్ హారికృష్ణ, ఐఎఫ్ఐఎన్ గ్లోబల్ సంస్థ శేశాద్రి వనజులా, నిపుణ నిర్వాహకులు హర్ష, కిర్తిక్ తదితరులు పాల్గొని జాబ్ మేళాకు సంభందించి రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## విద్యార్థుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

### ప్రభుత్వవిప్ గాంధీ




విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : విద్యార్థుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్‌లను ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ కార్పోరేటర్ మాధవరం రోజాదేవిరంగారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో 850మంది విద్యార్థిని విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్‌ని ప్రభుత్వ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం గవర్నమెంట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం ఉచితంగా పుస్తకాలు, ఉచిత యూనిఫార్మ్స్, పాఠశాలకు కావలసినటువంటి సదుపాయాలన్నింటిని కూడ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మంచి చదువుకుని ప్రభుత్వ ఉపాధ్యాయులకు, కన్న తల్లిదండ్రులకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వీధిదీపాలు శాశ్వత ప్రాతిపదికన వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో వీధిదీపాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్‌ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్) సంతోష్‌ను రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం ఈఈని కలిసి సమర్పించారు. ఆర్టీసి కళాభవన్ నుంచి బావార్చీ, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ మీదుగా వీధిదీపాల సమస్యలతో పాటు, గ్రూప్స్, సివిల్స్ సర్వీసెస్ కోచింగ్‌కు వెళ్లేవారితో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మరోవైపు స్టీల్‌బ్రిడ్జ్ పనులు ప్రారంభం కావడంతో పాదచారులు, వాహనదారులు వీధిదీపాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈఈ 10రోజుల్లోగా వీధిదీపాలు శాశ్వతప్రాతిపదికన వెలిగే విధంగా టెండర్లను పిలిచి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈఈని కలిసిన వారిలో టిఆర్‌ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, వెంకటేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి

నాంపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలో పట్టాలు దాటుతుండగా గురువారం రాత్రి 11.20గంటలకు గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు తెలిపిన వివరాల్లోకి ప్రకారం ... బోరబండ హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 171/7-9 వద్ద వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న యువకుడిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనగా తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 25-30 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు, గుండ్రనిముఖం, నలుపు జుట్టు, ఛాతీ మీద పుట్టుమచ్చ ఉంది. మృతుడు లేత నీలంరంగు ఫుల్‌హ్యాండ్స్ షర్టు, చాకొలేట్‌రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహానికి పంచనామా చేసి, కేసు నమోదుచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుల సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238లో లేదా హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు మొబైల్ నంబరు 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పూల వ్యాపారం నిర్వహిస్తున్న మహిళ మృతి

చార్మినార్, అక్టోబరు 14 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో పాతబస్తీ పార్దివాడకు చెందిన ఓ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. పురానాపూల్ పార్దివాడకు చెందిన మంగమ్మ (38) పూల వ్యాపారి.పురానాపూల్ వద్ద మంగమ్మ పువ్వులు అమ్ముతూ జీవనాన్ని కొనసాగిస్తున్నది.కాగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మంగమ్మ పురానాపూల్ దర్వాజ వద్ద రోడ్డు దాటుతున్నది.అదే సమయంలో బహదూర్‌పుర నుంచి అతి వేగంగా వస్తున్న ఆర్‌టిసీ బస్సు మంగమ్మను ఢీ కొట్టింది.ఈ సంఘటనలో పూల వ్యాపారి మంగమ్మ అక్కడకక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంగమ్మ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మంగమ్మ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.మంగమ్మకు భర్త, ముగ్గురు పిల్లలు కలరు. ఈ కేసును హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తేమద్వారా నీటిని తయారుచేసే ప్రక్రియ

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త : పాయింట్ టూ యూనిట్ విద్యుత్ ఖర్చుతో లీటర్ నీటిని తయారుచేసి దానిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు మేగాదూత్ ఎయిర్‌వాటర్ జనరేటర్(మైత్రీ అక్వా టెక్ ప్రైవేట్ లిమిటెడ్) నిర్వాహకులు ఎం.రామకృష్ణ తెలియజేశారు. వెంగళరావునగర్‌లోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలిలోని తేమద్వారా నీటిని తయారుచేసే ప్రక్రియ గత నాలుగేళ్ళ క్రితమే మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. కోవిడ్ అనంతరం దీని అవసరం పెరిగిందన్నారు. గాలిలో 25శాతం లేదా అంతకంటే ఎక్కువ తేమ ఉంటే నీటిని తయారుచేయడానికి అనుకూలంగా ఉంటుందని గాలిలో 60డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నా కూడా నీరు తయారుచేసు కోవచ్చు అన్నారు. 12గంటల్లో 20లీటర్ల నీటిని ఈ యంత్రం ద్వారా తయారు చేయవచ్చని పేర్కొన్నారు. కేవలం విద్యుత్ మాత్రమే కాకుండా ఇన్వర్టర్, విండ్, సోలార్ సిస్టమ్స్ ద్వారా కూడా నీరు తయారవుతుం దన్నారు. అతితక్కువ ఖర్చుతో మధ్యతరగతి ప్రజలకు సైతం ఈ ప్రక్రియను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

### సినీనటుడు సాయికుమార్ దంపతులకు స్వర్ణకంకణం

## విశిష్టదంపతులు అవార్డు ప్రదానం

రవీంద్రభారతి, అక్టోబరు 14 ప్రభాతవార్త : ప్రముఖ సినీనటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ సురేఖ దంపతులకు ఈరోజు 15 రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించి పద్మ మోహన స్వర్ణకంకణం విశిష్ట దంపతులు-2022 అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంలోనే మానస్ (బిగ్‌బాస్ టాప్ 5 ఫైనలిస్ట్), సునయన (ఫ్రస్టేటెడ్ ఉమెన్ ఫేమ్), వి.సాయిచంద్ (ఫోక్ సింగర్), సీనియర్ పాత్రికేయుడు ఖాజా ఆఫ్రిది (సామాజిక సేవ), కాసర్ల శ్యామ్ (సినీగేయ రచయిత), అభిమానిక యాదవ్ (మోడల్)లను ఘనంగా సత్కరించి పద్మ మోహన ఐకాన్, పద్మమోహన ఎక్సలెన్స్ అవార్డులను అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, సినీనటులు, నిర్మాతలు ఎం.మురళీమోహన్, తనికెళ్ల భరణి తదితరులు హాజరై అవార్డులను అందించనున్నారు.

## విజయవాడ తరలిన సిపిఐ నాయకులు



విజయవాడకు తరలి వెల్తున్న సీపీఐ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 14,(ప్రభాతవార్త):**
బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధనం కోసం విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభకు సీపీఐ నాయకులు శుక్రవారం తరలివెల్లారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సీపీఐ నాయకులు సభకు తరలి వెళ్లినట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు వెంకటేష్, అంజయ్య, నాయకులు చెన్నయ్య, వెంకటేష్, అనిల్, కిశోర్, అశోక్, దేవదాస్, రాంచంద్రయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ జాతీయ మహాసభలకు తరలిన మండల నాయకులు



**మొయినాబాద్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**
24వ జాతీయ మహాసభలకు మొయినాబాద్ మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెల్లారు, మండలంలోని ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడలో నిర్వహిస్తున్న సిపిఐ జాతీయ మహాసభలకు లక్షలాదికగా ప్రపంచ దేశాల నుండి తరలి వస్తున్నారని అన్నారు, దేశంలో బీజేపి, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు నిత్యవసరాల ధరలను పెంచి పేదల రక్తం తాగుతున్నారన్నారు, దేశంలో బీజేపి ప్రభుత్వానికి బుద్దిచెప్పకపోతే దేశాన్ని కార్పోరేట్ సంస్థలకు కట్టబేడుతుందన్నారు, విజయవాడలో జరుగుతున్న జాతీయ సభలకు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి ముఖ్య నాయకులు వస్తున్నారని రాబేయే రోజుల్లో నిరంకుష ప్రభుత్వాలకు ప్రజలే బుద్ది చెప్తారన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యాక్షులు ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రామస్వామి, ఏఐటియూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రామస్వామి, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం కౌన్సిల్ మెంబర్ ఎం సుధాకర్ గౌడ్, మొయినాబాద్ మండల సిపిఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, చేవెళ్ల మండల అధ్యక్షుడు ఎం.సత్తిరెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ అభిమాని కిరణ్, ఎం. జలీల్ ఏవైఎఫ్, మండల నాయకులు నరేందర్, రైతు సంఘం మండల్ నాయకులు రాములు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరళివెళ్లారు,

## పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడితో పరేషాన్



నేలపై కూర్చుని సర్వే సమాచారం సేకరిస్తున్న పంచాయితీ కార్యదర్శులు

**యాచారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ కార్యదర్శులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుండి రాత్రి 7-8 గంటల వరకు పనులు నిర్వహిస్తున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన కార్యక్రమాల అనంతరం జాతీయ ఉత్తమ అవార్డుల కోసం సమాచారం చేపట్టిన సర్వేల వరకు ప్రతి రోజు ఏదో పనిలో నిమగ్నమైపోతున్నారు. అందులోనూ మహిళా ఉద్యోగినిలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర మండలాల్లో పని ఒత్తిడితో ఇబ్బందులకు గురై అనారోగ్య అవస్థకులోనై ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఉన్నతాధికారులు మందలించడంతో వ్యక్తిగత సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారని ఇతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు. రెండవ శనివారం, ఆదివారం, పండుగ పబ్బం లాంటి జరుపుకోలేకుండా, కుటుంబ సభ్యులతో గడపలేకపోతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధికి కల్పతరువు పశుపోషణ

-దాన విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

-మేకగూడ సింగిల్ విండో చైర్మన్ కంకంటి మంజులా రెడ్డి



మేకగూడలో దానకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంజులారెడ్డి

**నందిగామ అక్టోబర్14,ప్రభాతవార్త :**
దేశాభివృద్ధికి పాడి పరిశ్రమ కల్పతరువని,పశుపోషణపై ఆధారపడి ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్న రైతులు దాన విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రగతి పథంలో పయనించాలని మేకగూడ సింగిల్ విండో చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులారెడ్డి పిలుపునిచ్చారు.నందిగామ మండలం మేకగూడ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆవుల దాన విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.ప్రభుత్వం అందించే ప్రతి అభివృద్ధి-సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నూతనంగా ప్రారంభించిన దాన అమ్మకపు కేంద్రంలో పత్తి చెక్క,మక్క పిండి,గోధుమ పొట్టు తదితరవి లభ్యమవుతాయన్నారు.మేకగూడలో పశుసంరక్షణ కోసం,రైతు సంక్షేమం కోసం అభివృద్ధి పనులకు సహకారమందిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకగూడ సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు యాదయ్య, నరేందర్ రెడ్డి,బలవంత్ రెడ్డి,ఎమ్మె జంగయ్య,కోన తౌర్య,సిఈఓ వినయ్ కుమార్,నాయకులు కావలి కృష్ణ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్‌గా నియామితులైన సముద్రాల రమేష్‌ను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన లాయన్స్ క్లబ్ మెంబర్ కె.వి.రమేష్ ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ ప్లీడర్‌గా నియామితులైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.
ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

# రైతులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మొయినాబాద్ అక్టోబర్ 14, ప్రభాతవార్త :**
రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వ అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, శుక్రవారం ఆయన మండలంలోని రైతు వేదికలో రైతులకు తెల్ల కుసుమలు 100 శాతం సబ్సిడితో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హజరయ్యారు, ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే రైతులకు అండగా ఉంటుందన్నారు, ముఖ్యమంత్రి కేసిఆర్ ఎప్పటిక్కప్పుడు రైతుల సమస్యలను తెలుసుకోని వెంట,వెంటనే పరిష్కారం మార్గం చూపుతున్నారన్నారు, తెల్ల కుసుమల సాగు మండలంలో పెంచాలని రైతుల వ్యవసాయ అధికారుల సలహతీసుకోని మంచి దిగుబడి సాధించాలని తెలిపారు. రైతులకు ఉచిత దాన్యాలు పంపిణి ముఖ్యమంత్రి కేసిఆర్ చోరవతోనే సాధ్యమైతుందన్నారు, రైతులకు రైతు బంధు, రైతు భీమా, పంటనష్టం, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం జేవంత్, పీఏసీఎస్ చైర్మెన్ చెంద్రారెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాగమ్మ, ఏఈవో సునీల్, కుమార్ రైతులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల యువ నాయకులు పరమేష్, ఆలూరి రమేష్, మోత్కూపల్లి సునీల్, తదితరులు పాల్గోన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ గెలుపు తథ్యం

- కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్



పాల్వాయి స్రవంతి నామినేషన్ కార్యక్రమంలో అగ్రనాయకులతో వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :**
మునుగోడు అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా పాల్వాయి స్రవంతి నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనాయకులు బట్టి విక్రమార్క, మధుయాష్కిగౌడ్, విజయ రామరావు, చల్ల నరసింహారెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు సరియైన న్యాయం చేస్తున్న ఎల్లప్పుడు ప్రజల మధ్యే ఉండే పాల్వాయి స్రవంతిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మునుగోడు ప్రజలను రాజగోపాల్‌రెడ్డి నిలువున మోసం చేసి, తల్లి లాంటి పార్టీని వదిలేసి కాంట్రక్టులకు కక్కుర్తి పడ్డారని ఆయన మండి పడ్డారు. అసలు రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో ఓటు హక్కే లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మునుగోడు నియోజకవర్గాన్ని రేవంత్‌రెడ్డి దత్తతా తీసుకొని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తారన్నారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాహుల్ గాంధీని ఈ నియోజకవర్గానికి తీసుకొచ్చి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రూ.5వేల కోట్లు విడుదల చేసేలా చూస్తానని రేవంత్‌రెడ్డి వెల్లాడించారని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. మునుగొడు ఎన్నికల ప్రచారానికి షాద్‌నగర్ నుంచి తరలివెళ్లిన వారిలో పీసీసీ మెంబర్ బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నందిగామ ఎంపీటీసీలు కుమార స్వామిగౌడ్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కొమ్ము కృష్ణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ జాకారం శేఖర్, డైరెక్టర్ అంజిబాబుయాదవ్, ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్య, సత్యంరెడ్డి, చౌదరిగూడెం ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, కందివనం సింగిల్ విండో డైరెక్టర్ నర్సింలుగౌడ్, గుట్ట రాజు, మొగిలిగిద్ద గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, వార్డు మెంబర్ తబ్రీజ్, మాలిక్, రఘు, లతీఫ్, బ్యాగరి వెంకటేష్, హాజీపల్లి ఉప సర్పంచి సుదర్శన్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శివ, బుగ్గ శ్రావణ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరం



బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక పరిధిలోని కుమ్మరిగూడకు చెందిన నవీన్‌గౌడ్ అలాగే పురపాలక కేంద్రానికి చెందిన మహ్మద్ బాషా ఆనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి నుంచి కొత్తూర్ పురపాలిక పరిధిలోని కుమ్మరిగూడకు చెందిన నవీన్‌గౌడ్‌కు రూ.5లక్షలు అలాగే పురపాలక కేంద్రానికి చెందిన మహ్మద్ బాషాకు రూ.44వేల చెక్కులను మంజూరు చేయించారు. వీటిని చైర్‌పర్సన్ బాతుకా లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బాధితులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదరికంలో ఉండి అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. ప్రజాసంక్షేమం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలీ రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, కమ్మరి జయమ్మజనార్దన్‌చారి, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ , 1వ వార్డు కమిటీ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పీర్లగూడెం మహేష్‌గౌడ్, బిక్షపతి, జోగు బాల్‌రాజ్, నరసింహ్మాగౌడ్, ప్రవీణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## గుడ్డు తిని ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి



పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో గుడ్లు పంపిణీ

**కొందుర్గు, అక్టోంబర్ 14, (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఒక గుడ్డును తిని తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని వైట్రిక్ ఏనిమల్ హెల్త్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజర్ శివకుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా మండలంలోని ముట్పూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగన్‌వాడీ చిన్నారులకు గుడ్డును అందజేశారు. పిల్లలు వారి వారి తల్లిదండ్రులను ప్రతి రోజు గుడ్డు తినేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటీవ్ మేనేజర్ గుప్తా, పాఠశాల హెచ్ ఎం మోహన్‌రావు,ఉపాధ్యాయ బృందం హన్మంత్, రమాదేవి, కుర్మా రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద,అనురాధలతో పాటు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్14,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని బల్సులపల్లి గ్రామానికి చెందిన ఇంజమూరి ముత్యాలమ్మ పాటుకాటుకు గురై కావడంతో రాచూరు వెంకటయ్య ద్వారా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యు లు ఇంజమూరి ముత్యాలమ్మకు 5వేల రూపాయలను ఆర్థిక సాయంగా అంద జేశారు.ఈ కార్యక్రమంలో వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్,గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘ వేందర్,మిన్నాలవినయ్ రాచూరు వెంకటయ్య, లింగయ్య, విజయ్,పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతికి సంతాపం



శ్రీనివాస్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు

**కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జర్నలిస్టు శ్రీనివాస్ మృతికి టీయూడబ్ల్యుజే (ఐజేయూ) యూనియన్ అద్వర్యంలో విలేకరులు సంతాపం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శ్రీనివాస్ అకాల మృతికి వారు సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శ్రీనివాస్ చిత్రపటానికి వారు నివాళులర్పించారు.ఈ సందర్భంగా యూని యన్ రాష్ట్ర నాయకులు ఎల్.శ్రీకిషన్‌రావు,కొడంగల్ తాలూకా యూనియన్ అధ్యక్షులు టీ.పకీరప్పయూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కానుకుర్తి రమేష్,రాకేష్‌లతో పాటు కొడంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు అగ్గె అనంత ప్రసాద్,పృధ్వీరాజ్,బొంకుర్ నరేష్, గోపాల్,శ్రీకాంత్, నిజాం,ఉమాపతి,ఆబీద్ తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

**కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్ తెలిపారు.గురుకుల పాఠశాల ప్రవేశపరీక్షల్లో పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు గొల్ల చందన (వికారాబాద్ గురుకుల),పిట్ల శ్రీవాణీ(వికారాబాద్ గురుకుల),ఎండీ,రెయాన్(తాండూర్ గురుకుల) ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్,ఉపాధ్యాయురాలు సంధ్య, పాఠశాల చెర్మన్ పిట్ల అంజనేయులు తదితరులు అభినందించారు.

### దుర్గమ్మ గుడి పునర్ నిర్మాణ పనులకు భూమి పూజ

**కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో దుర్గమ్మ గుడి పునర్ నిర్మాణం కుల పెద్దల సమక్షంలో శుక్రవారం సర్పంచ్ శంకుస్థాపన చేశారు. దుర్గమ్మ గుడి నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దుబ్బుల పూజారులతో గ్రామ మహిళలు పెద్ద యెత్తున్న అమ్మవారికి జల్ల కడవలతో అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామంలో వివిధ కుల పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### మల్లన్న ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

**కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో రూ.12 కోట్లతో నిర్మించ తలపెట్టిన క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పనులను దేవాదాయశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లి కార్జున్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, డీఈ రాజేశ్వరరావు, సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. క్యూకాంప్లెక్స్ నిర్మాణ పనుల టెక్నికల్ అమోదం కోసం పరిశీలన చేశారు. త్వరలో టెండర్ పిలిచి పనులు ప్రారంభిం చడం జరుగుతుందన్నారు. అలాగే మహా మండప నిర్మాణం పనులు, లడ్డూ ప్రసాదాలు తయారీశాల, దేవాలయంలో జరిగే వివిధ పనులను పరిశీలించారు. అలయ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అదేశించారు.

### 'కాయిత'కు సర్వేపల్లి అవార్డు ప్రదానం

**హుస్నాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త :** పట్టణంలోని సర్ సివి రామన్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డికి అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో డాక్టర్ సర్వే పల్లి రాదాకృష్ణన్ అవార్డును రాష్ట్ర పర్యాటక శాఖ మం త్రి మహమూద్‌అలీ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అందచేశారు. కార్య క్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు,తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు.

### అభివృద్ధి నిధులపై సమావేశం... హాజరైన ఎంపిపి

**అక్కన్నపేట అక్టోబర్ 14, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం రామ వరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి అభివృద్ది నిధుల గురించి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ మారు మూల ప్రాంత ప్రజలకు ఆరోగ్య కేంద్రం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఆర్థిక,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ చొరువతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆనారోగ్యాల బారినపడ వారికి మౌలిక సదుపాయాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సౌమ్య, సర్పంచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.

### గౌరారంకు చేరుకున్న అయ్యప్పస్వాములు

**వర్గల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):** కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల నుండి పాదయాత్రగా బయల్దేరిన అయ్యప్పస్వాములు శుక్రవారం వర్గల్ మండలం గౌరారంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుస్వాములు గడప నాగరాజు, సంగం మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. 45 రోజుల పాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని, 1400 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసు కొని శబరిమలైకి చేరుకొని స్వామివారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు. వంద మంది అయ్యప్పస్వాములు ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

### వరి పంటలపై రైతులకు సూచనలు

**అక్కన్నపేట అక్టోబర్ 14, ప్రభాతవార్త :** కంకులు ఏర్పాడే దశలో ఉన్న వరిలో కాండం తొలిచేపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని దాని నివారణకు ఒకసారి కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ లేదా క్లోరాంత్రినిలిప్రోల్ పిచికారి చేయాలని అక్కన్నపేట వ్యయసాయ విస్తరణ అధికారి సభిహ అన్నారు.శు క్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని వరి పంట సందర్శించి మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో వర్షాలు కురువడంవల్ల గింజ మచ్చ తెగులు, మానిపండు తెగల్లు ఆశించేఆస్కారం ఉందన్నారు.వరి పంట పూర్తిగా ఈనిన తర్వాత ఒకసారి స్పైరోమెఫిన్,ప్రొపికొనజోల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల గింజమచ్చతెగులు,కంకినల్లి అదుపు చేయవచ్చని సూచించారు.

## టిఆర్ఎస్‌లో చేరికలు



టీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ అక్టోబర్ 14,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి టీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు హరీశ్వర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, బోయ యాదయ్య, ఎండి అబ్బాస్, వెంకటేష్, బావయ్య, మహేష్, అజ్జు, కుర్వ యాదయ్య, జంగయ్య, షకీల్, సాయికుమార్‌లు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నమోదు పత్రాలు అందజేత



ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**యాచారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
టిఎస్ యుటిఎఫ్ యాచారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మాల్, యాచారం, గునగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సాలువల నర్సింహ, పి, అంజయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు మాణిక్య రెడ్డి వేసి గెలిపించాలన్నారు. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి హైద్రాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జరుగుతున్న ఓటు నమోదు కార్యక్రమానికి సంబంధించి నమోదు పత్రాలను మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జగన్నాథం, మండల వెంకటేష్, జంగయ్య, ప్రధానోపాధ్యాయులు రాందాస్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## నామినేషన్‌కు వెళ్తున్న నాయకులకు ఘన స్వాగతం పలికిన వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి



నాయకులను సన్మానిస్తున్న వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి

**యాచారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త :**
మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులకు శుక్రవారం గునగల్ గేట్ వద్ద యాచారం వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్‌లకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్రవంతిరెడ్డికి మద్దతుగా యాచారం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, వెంకటరెడ్డి, ప్రేమ్‌కర్‌రెడ్డి, మచ్చ బాలరాజ్, చంటి, రంజిత్, వెంకటేష్, మంచాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి అక్టోబర్14,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన జనిగే శ్రీను తండ్రి పేరు అంజయ్య ఇంటి నిర్మాణానికి ఇటుక ,ఇసుక,సిమెంట్,ఉప్పల ట్రస్ట్ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్,నాయకులు చెవిటి రమేష్,చెవిటి విజయ్ కుమార్, చెన్నయ్య,రవి,రామస్వామి,వెంకటయ్య,యాదయ్య,పెంటయ్య,రవి,రమేష్,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం : జెడ్‌పిటిసి

**వర్గల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):**
పేద వర్గాల ఆర్థిక అభివృద్ధితో నే గ్రామీణ వ్యవస్థ బలోపేతం అవుతుందన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ కుల వృత్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నారని జెడ్‌పిటిసి బాలుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామ కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డితో కలిసి అవుసులోని పల్లి, చౌదరిపల్లి, మైలారం, నెంటూర్, వేలూరు, శాకా రం, తునికిఖాల్సా, గిర్మాపూర్, గోవిందాపూర్, శేరిపల్లి, మాదారం, వర్గల్ తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న నీటి వనరుల లో సమృద్ధిగా నీరు వచ్చి చేరడం తో చేప పిల్లల పెంపకం లక్ష్యంగా ప్రభుత్వం ముదిరాజ్‌లు, గంగపుత్రులను ప్రోత్సహిస్తూ ఆదిశగా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. అలాగే వారికి మోపెడ్ వాహనాలు ఉచితంగా అందజే స్తూ చేపల విక్రయాల కోసం ఇబ్బందులు తొలగించినట్లు పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. YAVOPURAM VIJAYA LAXMI W/o Sri. YAVOPURAM SHIVA KUMAR GOUD,** aged about 57 years, Occ: House Wife, R/o H.No.2-58, Parkibanda Village, Manoharabad Mandal, Medak District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. YAVOPURAM VIJAYA LAXMI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot on House No. 2-57, admeasuring 325 Sq.yds., or 271.73 Sq.mts., Situated at Parkibanda Village and Grampanchayath, Manoharabad Mandal, Medak District, Regn. Sub-Dist: Toopran, Regn. Dist: Medak at Sangareddy, M.P.P. Manoharabad, Z.P.P. Medak, Telangana State and bounded by: North: House of Padma Poshetti, South: House of Pocha Goud, East: G.P. Road, West: House of Narsa Goud.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

